


# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

సోమవారం| 06 అక్టోబరు 2025

పేజీలు 8


## రోడ్డెక్కిన
# టమోటా రైతులు

- టమోటాకు మద్దత్తు ధర కల్పించాలి
- పడిపోయిన టమోటా ధర


రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న టమోటో రైతులు

**పత్తికొండ, మేజర్ న్యూస్:** పత్తికొండ వ్యవసాయ మార్కెట్లో ఆదివారం టమోటో ధరలు పడిపోవడం తో రైతులురోడ్డెక్కారు. టమోటాకు మద్దతు ధర కల్పించాలని రైతులు రోడ్డుపై ఆందోళన చేయడంతో రాకపోకలు స్తంభించాయి. టమోటాకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఎంతో కష్టపడి పండించిన పంటను మార్కెటుకు తీసుకొస్తే వ్యాపారస్థులు సిండికేట్ అయి కేవలం బాక్సులు రూ.50లు నుండి రూ.70 వరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టిన పెట్టుబడులు రాక కూలీలు, ఆటో చార్జీలు కూడ రావడం లేదన్నారు. ఎకరాకు రూ.50వేలు నుండి పెట్టుబడులు పెట్టామని, ఇలాగైతే అప్పుల పాలైపోతామని టమోటా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. టమోటాకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్న ప్రభుత్వం కల్పించడం లేదని వాపోయారు. ప్రభుత్వం టమోటా మద్దతు ధర రూ.8లు కిలో ప్రకారంగా కొనుగోలు చేస్తామని చెప్పి కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి టమోటా రైతులను ఆదుకోవాలని మద్దతు ధర కల్పించాలని రైతులు కోరారు.


నిరుపయోగంగా ఉన్న ముగులదొడ్డి పంప్‌హౌస్

**కోసిగి మేజర్ న్యూస్:** అన్నదాతలకు తమ కున్న భూమికి సాగునీరు అందించేందుకు కోట్లాది రూపాయలతో ఎత్తిపోతల పథకాలను నిర్మించి ఆ ఎత్తిపోతల పథకాల వల్ల సాగునీటిని చెరువులకు సరఫరాచేయకుండా ఇరిగేషన్ అధికారులు చెరువులకు ఎత్తి-పోయలేము.. అనే దృశ్యం కోసిగి మండలంలోని ఎత్తిపోతల పథకాలు కనిపిస్తున్నాయి.గురురాఘవేంద్ర ప్రాజెక్టుల కింద పులికనుమ, ముగులదొడ్డి, దుద్ది, బసలదొడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను

మిగతా 2లో

- ఎత్తిపోతున్న ఎత్తిపోతుల పథకాలు
- నెలలు గడుస్తున్నా పథకాలు మరమ్మత్తులకు నోచుకోని వైనం..
- కోట్లాది రూపాయలు నీటిపాలేనా..
- ప్రతి సంత్సవరం పథకాలకు గడ్డు పరిస్థితే..
- వెలవెలబోతున్న ఎత్తిపోతుల పథకాల చెరువులు

# ఎత్తి..పోయలేం..!!


మూడునెలలకుపైగా పగిలిపోయిన దుద్ది పైప్‌లైన్

వెలవెలబోతున్న దుద్దిచెరువు

## గొరవయ్యల హోరుకు
# మారుమ్రోగిన దేవరగట్టు

- ఆకట్టుకున్న గొరవయ్యల నృత్యాలు...ఇనుప గొలుసును త్రెంచిన గొరవయ్య గాదిలింగ
- దేవరగట్టులో జాతర సందడి..హాజరైన భక్తజనం

**హొళగుంద, మేజర్ న్యూస్:** దేవరగట్టు విజయదశమి ఉత్సవంలో భాగంగా ఆదివారం జరిగిన గొరవయ్యల నృత్యా ప్రదర్శనల హోరుకు కొండ ప్రాంతం మారుమ్రోగింది. డివిజన్ పరిధిలోని నుండి కాకుండా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వందల సంఖ్యలో గొరవయ్యలు గట్టుకు వచ్చినృత్యాప్రదర్శనలు చేశారు. చేతులో ఢమరుకలు,త్రిశూలం, నోటితో ప్రిల్లనగ్రోవిని ఉదుతూ.. ఆట, పాటలు,చాటిలపై కొట్టడం, దేవుని పేరిట ఖడ్గం చెప్పడం, మిఠాయిలను

మిగతా 2లో


ఢమరుకాలను వాయిస్తున్న గొరవయ్యలు

## అవుకు రిజర్వాయర్ సమస్య
# సిఎం దృష్టికి తీసుకెళ్తా


ఎస్.ఆర్.బి.సి అధికారులతో అవుకు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

- అవుకు రిజర్వాయర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తాం..
- రాష్ట్ర రోడ్లు,భవనాలు,పెట్టుబడులు,మౌళిక సదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి

**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు రిజర్వాయర్ పరిధిలో కుంగిన తిమ్మరాజు చెరువు రివిట్‌మెంట్‌ను రాష్ట్ర రోడ్లు మరియు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. అవుకు రిజర్వాయర్ మరమ్మత్తు పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. గత కొద్ది కాలంగా అవుకు రిజర్వాయర్ నుంచి చిన్న లీకేజీలతో నీరు బయటకు వస్తుంది గతంలోఓ ఈ లీకేజ్‌ను నిపుణుల బృందం పరిశీలించి రిపోర్టు ఇచ్చింది.ఆ రిపోర్టు ఆధారంగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి

మిగతా 2లో

## బెంచ్ వచ్చేనా..
# సీమవాసుల కల తీరేనా..!!

- హైకోర్టు బెంచ్ ఏర్పాటు పై నీలినీడలు




**కర్నూలు, మేజర్‌న్యూస్ః** వైయస్ జగన్ 2019లో అధికారంలోకి రాగానే మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. అందులో రాయలసీమ జిల్లాలో నాయ్య రాజధానిని ఏర్పాటు చేస్తామని అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. న్యాయ రాజధాని ఏర్పాటులో భాగంగా కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేస్తామని అట్టాహాసంగా ప్రకటించింది. 5 సంవత్సరాలు గడిచినా ఆ దిశగా అడుగులు పడకపోవడం 2024 ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షంగా బరిలోకి దిగిన తెలుగుదేశం పార్టీ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది.ఎన్నికలు ముగిసిన తరువాత ఆ దిశగా అడుగులు పడుతున్నాయంటూ

మిగతా 2లో

# మావాట మాకివ్వండి..బిసి రిజర్వేషన్లపై నిగ్గుతేల్చాలి

### బిసి జేఏసి నేతల డిమాండ్



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లపై రచ్చ కొనసాగుతుండగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చింది. బిసిలకు రాజకీయా, ఆర్థిక సామాజిక రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావడంలేదని, నామ మాత్రపు రిజర్వేషన్లు కల్పిస్తూ బిసిలను రాజకీ3య పార్టీలు మోసం చేస్తున్నాయని బిసి సంఘాలు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమ రిజర్వేషన్ల వాటాను తేల్చాలంటూ యుద్దానికి సిద్ధం అని ప్రకటిస్తున్నాయి. ఇందుకు సంబంధించి తొలి సమావేశానికి కర్నూలు బిసి జేఏసి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బిసి భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమాశానికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నక్కలమిట్ల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. జనాభా దామాశా ప్రకారం బిసిలకు రావాల్సిన రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాని విమర్శించారు. రాష్ట్రంలో 60శాతం జనాభా ఉన్న బిసిలకు కేవలం 27శాతం మాత్రమే అమలులో ఉందని అందులో కూడ బిసిలకు అవకాశం కల్పించకుండా రాజకీయ పార్టీలు కుంటి సాకులు చెబుతున్నాయి విమర్శించారు. రాయలసీమ జిల్లాలో ఈ పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు అనంతపురం చిత్తూరు, కపడ జిల్లాలో బిసిలకు ఒకటి రెండు సీట్లు కేటాయించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ బిసిలకు అధిక సంఖ్యలో సీట్లు కేటాయిస్తామని చెప్పినా అది ఆచరణలోకి రాలేదన్నారు. జనాభా ప్రాతిపదికన కనీసం 50 రిజర్వేషన్లు అమలు చేసిన నాడే బిసిలకు నాయ్యం జరగుతుందని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసిందని అదే విధంగా ఏపి అసెంబ్లీలో కూడ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. బిసిలకు రాజకీయంగా 50 శాతం సీట్లు ఏ పార్టీ కేటాయిస్తుందో ఆ పార్టీకి బిసిల మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల అంశాన్ని రాష్ట్ర స్థాయిలో ఒక చర్చావేదిన ఏర్పాటు చేస్తున్నామని త్వరలో అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రకటిస్తామని బిసి సంఘం నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు టి శేషఫణి, దేవపూజధనుంజయా ఆచారి, బత్తుల లక్ష్మికాంతయ్య, అయ్యన్నయాదవ్, హేమంత్ గౌడ్, వడ్డెర చంద్రిక, శ్రీనివాసులు నాయుడు, ఉప్పర శివ,సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి జల క్రీడలు


విజేతలతో నగరూరు రాఘవేంద్ర, బలరాం నాయుడు తదితరులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** గార్గేయపురం కర్నూలు సిటీ ఫారెస్ట్ నందు గత రెండ్రోజులుగా నిర్వహించిన 4వ రాష్ట్రస్థాయి కెనోయింగ్, కయాకింగ్, డ్రాగన్ బోట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, సంక్షేమ, మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర, రాష్ట్ర కెనోయింగ్ అండ్ కయాకింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బలరాం నాయుడులు ముఖ్యఅతిథులుగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ క్రీడాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్పోర్ట్స్ కోటాను 3శాతంకు పెంచి అమలు చేసిందని గుర్తు చేశారు. తనవంతు క్రీడాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. క్రీడల నిర్వహణకు రాష్ట్ర స్థాయిలో కర్నూలుకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. అనంతరం బలరాం నాయుడు మాట్లాడుతూ కర్నూలులో మొట్టమొదటిసారిగా రాష్ట్ర స్థాయి వాటర్ స్పోర్ట్స్‌ను నిర్వహించి విజయవంతం చేయడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కెనోయింగ్ అండ్ కయాకింగ్ సంఘం వ్యవస్థాపకుడు శివారెడ్డి, రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ సెక్రటరీ మంచికంటి అవినాష్, రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి డా.రుద్రరెడ్డి, జిల్లా స్కేటింగ్ సంఘం సునీల్ కుమార్, జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేత


రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవాడీ గ్రామంలో తెలుగు దేశం పార్టీకి చెందిన అజీజ్ తల్లి ఫాతిమాబభిఅనే మహిళ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రామన్న ఫాతిమాభి భౌతికాయనికి పూలమాలలు వేసి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే అయన మట్టి ఖర్చులకు గాను రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తెలుగు దేశం పార్టీ. మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి మీకుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాలవాడీ గ్రామటిడిపి అధ్యక్షుడుగా బోయ ఎంకన్న. కోత్తూరు రంగన్న. చిన్న తిమ్మప్ప. చిన్న భీమేష్. మల్లేష్. కాసిం. తాయన్న. రంగప్ప. శాంతప్ప. దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్ల పిల్లలకు ఫీజులో రాయితీ ఇప్పించేందుకు కృషి

### :- సిఐ విక్రమసింహ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ల పిల్లలకు ఫీజులో రాయితీ ఇప్పించేందుకు కృషి చేస్తానని 4వ పట్టణ సిఐ విక్రమసింహ అన్నారు. ఆదివారం 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్ల పిల్లల చదువుల కొరకు సంబంధిత యాజమా న్యంతో మాట్లాడి ఫీజులు తగ్గించే ఏర్పాటు చేస్తానని, ఎవరికైనా అనారోగ్య సమస్యలున్నా, వ్యక్తిగత సమస్యలున్నా వారికి పరిష్కార మార్గాలు చూపిస్తానని తెలిపారు. గత పదేళ్ల పాటు ఎవరిపైనా చిన్న కేసు నమోదు కాకుండా ఉంటే వారి రౌడీషీట్లు తొలగించడానికి పై అధికారు లతో మాట్లాడి వారి ఉత్తర్వుల మేరకు త్వరలోనే తొలగించే ప్రక్రియ ప్రారంభిస్తానన్నారు. పోలీస్ అధికారులు చెప్పినట్లు విని నేరాల జోలికి వెళ్లకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వారిపై పోలీసు అధికారుల సహాయ, సహకారాలు ఎప్పటికీ ఉంటాయని, మంచి నడవడిక ఉన్న వారు ఎలాంటి సహాయం అడిగినా చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. తప్పు చేయాల నే ఆలోచన ఉన్న వారిపై నిఘా ఎప్పటికీ ఉంటుందని హెచ్చరించారు.



## అండర్-14 అమ్మాయిల విభాగంలో దివ్యశ్రీకి ఫస్ట్ ప్లేస్


విద్యార్థినీలను అభినందిస్తున్న కోచ్‌లు, ఉపాధ్యాయులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన తైక్వాండో స్కూల్ గేమ్స్ అండర్-14 అమ్మాయిల విభాగంలో ఎన్ దివ్యశ్రీ 26 29కేజీలతో ఫస్ట్ ప్లేస్ సాధించి రాష్ట్ర స్థాయిలో జరిగే తైక్వాండో స్కూల్ గేమ్స్‌కి ఎంపికైందని కోచ్‌లు బి వెంకటేశ్వర్లు, ఎన్ నాగన్నలు తెలిపారు. మండలంలోని హుస్సేనాపురం గ్రామానికి చెందిన దివ్యశ్రీ ప్రస్తుతం కాకతీయ ఇం.మీ హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతుందని ఈ సందర్భంగా విద్యార్థిని దివ్యశ్రీని కోచ్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# దస్తగిరి స్వామి సన్నిధిలో టీడీపీ నాయకులు


దస్తగిరి స్వామిని దర్శించుకున్న టీడీపీ నాయకులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వగరూరు శ్రీ దస్తగిరి స్వామిని టీడీపీ ఇంచార్జీ సోదరులు రఘునాథ్‌రెడ్డి, రాజారెడ్డిలు ఆదివారం దర్శించుకున్నారు. గ్రామానికి వచ్చిన ఆయనకు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్ రాగమ్మ, తనయులు పవన్ కుమార్, గోపాల్, చిన్నన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లవాడిని తల్లిదండ్రులకు పోలీసులు అప్పగింత



తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలో తప్పిపోయిన పాపను తల్లిదండ్రుల చెంతకు చేర్చిన సంఘటన ఆదివారం చోటు చేసుకొంది. ఎస్.ఐ శివాంజల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన శరణ్య అనే 2.5 సంవత్సరాలు గల పాప తప్పిపోయి రోధిస్తూ, మంత్రాలయంలో తిరుగు తుంటే పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి గ్రూపులో సమాచారం అందించారు. మా అమ్మాయేనని తల్లిదండ్రులు స్టేషన్‌కు రావడంతో పాపను తల్లిదండ్రులకు అప్పగించారు. కర్ణాటక రాష్ట్రం దేవనగర్ జిల్లా జగలూరుకు చెందిన సుధా కుటుంబ సభ్యులతో శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం విచ్చేశారు. ఆరు సంవత్సరాల బాలుడు తప్పిపోయాడు. వాట్సాప్ షేర్ చేయడం తో తల్లిదండ్రులు స్టేషన్‌కు వచ్చారు. పిల్లవాడు తమవాడేనని తెలపడంతో తల్లి సుధా, పెద్దనాన్న తిప్పేసుకు అప్పగించడం జరిగిందన్నారు.

# అమ్మవారికి పూజలు



**ఆదోని, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభాకర్‌టాకీస్ సమీపంలోని నూతన గృహంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం హోటల్ వీరేష్ దంపతులు అమ్మవారికి హోమాలు, కుంకుమార్చన, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్‌లలో పోలీసులు రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. రౌడీ షీటర్లు, నేర చ రిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలని పోలీసులు సూచించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తెలిపారు. నిరంతరం మీపై నిఘా ఉంటుందని తెలిపారు. ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత


విరాళం అందజేస్తున్న బుగ్గరాముడు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీ వరసిద్ధి వినాయక అభయాంజ నేయ స్వామి ఆలయం పునఃప్రతిష్ట మహోత్సవానికి నంద్యాల 38వ వార్డు వైఎస్సార్ నగర్ టీడీపీ ఇన్‌చార్జ్ తాటికొండ బుగ్గరాముడు రూ.10,116లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాల్ నగర్‌లో నిర్మిస్తున్న ఆలయం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. కార్యక్రమం దిగ్విజయంగా జరిగేలా చూడాలని కమిటిని కోరారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇన్‌చార్జ్ నాగేశ్వర్ రావు, హౌసింగ్ నాగరాజు, శ్రీనివాస్ రావు, ఖరీం, ఆలయ కమిటి సభ్యులు, పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

**ఉత్తమ అధ్యాపకులకు సత్కారాలు..**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సమాజ నిర్మాణ శిల్పులని మిడ్ టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులుకేశవమూర్తి, కార్యదర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం హనీఫ్ నగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధనా వృత్తి చేపట్టి సుదీర్ఘకాలంగా నంద్యాలలో పలు కళాశాలలో పనిచేస్తూ ఉత్తమసేవలు అందిస్తున్న అధ్యాపకులను సత్కరించారు. అధ్యాపకులు విక్టర్ వినోద్ కుమార్, బాలరాజు, శేషశయనా రెడ్డి, సుబ్రహ్మణ్యం, పుల్లయ్య, మురళి తదితరులను క్లబ్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి ,చింతల మోహన్ రావు రోటరీ పాఠశాల కరస్పాండెంట్ డివి సుబ్బయ్య, ప్రసాద్ , మహబూబ్ బాష, అన్నెం శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్యేశ్వర స్వామికి వెండి పుష్పమాల విరాళం



వెండి మాలను అందజేస్తున్న భక్తులు

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి వారికి భక్తులు వెండి పుష్పమాలను ఆదివారం అందజేసినట్లు ఆలయ ఈఓ రామకృష్ణ తెలిపారు. గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన కీర్తిశేషులు చిమట పోతురాజు జ్ఞాపకార్థం కుమారుడు, కోడలు రామకృష్ణ, లక్ష్మీలు స్వామి వారికి అందజేసినట్లు ఈఓ తెలిపారు. వెండి పుష్పమాల 260 గ్రా. ఉన్నట్లు తెలిపారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు లడ్డు ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంద సుబ్బారెడ్డి, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎన్‌ఆర్‌ఈజిఎస్ పిడి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి వారిని జిల్లా ఎన్ఆర్ఈజిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యనారాయణ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కంకణదారణ చేశారు. అనంతరం ఆశీర్వాద మండపంలో సూర్యనారాయణను ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నాగేశ్వర్ రావు, సుబ్బారెడ్డి, గ్రామపెద్దలుమిలటరీ సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.



పిడి సూర్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం

# చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి నంద్యాల జిల్లా నందవరం గ్రామ వాస్తవ్యులు కీ.శే మొదుళ్ల రామచంద్రా రెడ్డి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని మొదుళ్ల తులసమ్మ వారి మనువరాలు మైథిలి రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ. 25516 రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ ఆలయ అర్చక వేద పండితులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఉరుసు మహోత్సవంలో పాల్గొన్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని పెద్దాసుపత్రి ప్రక్కన ఉన్న జెండావాలే సాహేబ్ దర్గాలో గంధం, ఉరుసు కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. పూల సేరా, దట్టీ సమర్పించారు. అనంతరం మైనార్టీ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు, పెద్దలను శాల్వతో సత్కరించారు.



# 8 కి.మీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ ..ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె నుండి అహోబిలంకు 2.85 కోట్లతో 8 కిలోమీటర్ల నిర్మాణం తలపెట్టిన 8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణా నికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో కాలంగా అహోబిలం వెళ్లభక్తులకు బాచేపల్లె నుంచి రోడ్డు సరిగా లేదని నా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. నేను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి సంబంధిత మంత్రులతో మాట్లాడి రోడ్డుకు అవసరమైన నిధులు తీసుకొని వచ్చి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తున్నామన్నారు.అహోబిలలక్ష్మీనరసింహస్వామి తిరుణాల ప్రారంభం అయ్యేలోపు రోడ్డు పూర్తవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సర్పంచులకు ఎటువంటి నిధులు ఇవ్వకుండా ఎంతో ఇబ్బంది పెట్టిందన్నారు. మన కూటమి ప్రభుత్వం వచ్చాక సర్పంచులు యదేచ్ఛగా పనులు చేసుకుంటూ సంతోషంగా ఉన్నారన్నారు. పార్టీలకు అతీతంగా ఎన్డీఏ కుటుంబ ప్రభుత్వం పనులు చేస్తుందని తెలిపిన ఎమ్మెల్యే అన్నారు. బాచేపల్లె కు మొదటి విడత ఎన్ఆర్ఈజీఎస్ కింద 40 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని, మళ్ళీ రెండో విడత 20 లక్షల రూపాయలు ఇచ్చామన్నారు. అలాగే ముస్లిం సోదరుల కోరిక మేరకు షాది ఖానా మసీద్ త్వరలోనే తీసుకొని వస్తామని హామీ ఇచ్చారు.ఆళ్లగడ్డ మండలంతట ప్రతి ఒక్క చోట అభివృద్ధి పనులు పూర్తవుతున్నాయని మొదటి విడత తర్వాత మళ్లీ ఆళ్లగడ్డ మండలానికి రెండో విడతలో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అహోబిలంలో మొదటి విడత 40 లక్షలు రెండో విడత 15 లక్షలు అహోబిలంకు దొరకోట్టలకు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు బాచేపల్లె గ్రామంలో ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని మళ్లీ తీసుకున్నారని, ఇప్పుడు మళ్లీ మన ప్రభుత్వం వచ్చింది కచ్చితంగా ఇంటి స్థలాలు ఇప్పించి ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు.

# కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాణిగాంధీలకు కీలక పదవులు

**-నాయకులు ఇండ్లకు పోటేత్తిన వైసీపీ శ్రేణులు**



మణిగాంధీ సీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపిన సి.బెళగల్ వైసీపీ యూత్ వింగ్



కోట్ల హర్షవర్ధన్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన సి.బెళగల్ వైసీపీ నాయకులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** వైసీపీ బలోపేతంపై దృష్టి పెట్టిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ నామినేటెడ్ పదవుల పై దృష్టి పెట్టారు. అందులో భాగంగా కర్నూల్ జిల్లా కోడుమూరు నియోజకవర్గ నాయకులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ గా మణిగాంధీ లను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించారు. అందులో భాగంగా నాయకులకు కీలక పదవులు ఆశించడంతో ఆదివారం నాయకులు ఇంటికి వైసీపీ శ్రేణులు, అభిమానులు పోటేత్తారు. ఈకార్యక్రమంలో సి.బెళగల్ మండల వైసీపీ నాయకులు భారీగా బయలుదేరి నాయకులకు పుష్పగుచ్చలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మండల వైసీపీ కన్వినర్ సోమశేఖర్ రెడ్డి, ఎస్ఎం.బాష,సర్పంచ్ పాండు రంగన్న,తులసి రెడ్డి,కరుణాకరరెడ్డి, పులిరాజు, కంపాడు నరసింహుడు, వివిధ గ్రామాల సర్పచులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్‌కు లీకేజి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు**




రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

**అవుకుమేజర్,న్యూస్ః** జల వనరుల శాఖా అధికారుల నిర్లక్ష్యం వల్ల నేడు అవుకు జలాశయానికి ఈ పరిస్థితి ఏర్పడిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. రంగనాయుడు అన్నారు. ఆదివారం అవుకు రిజర్వాయర్ వద్ద రివిట్‌మెంట్ కుంగిన ప్రాంతాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, బనగానపల్లె సిపిఐ మండల కార్యదర్శి శివయ్య, జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి, సంజీవులు, అవుకు సిపిఐ కార్యదర్శి నాగాంజనేయులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ జతల వనరుల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో జిల్లాలోని పలు జలాశయాల వద్ద కుంగుతున్న రివిట్‌మెంట్ పనులను పట్టీంచుకోకపోవడం విచారకరమని అన్నారు. అవుకు జలాశయ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. రెండు రోజుల క్రితం అవుకు జలాశయం నుండి చిన్న లీకేజిలతో నీరు బయటకు వస్తోందన్నారు. అందులో భాగంగానే నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని గడివేముల మండలం ఆలగనూరు జలాశయం కూడా ఇలాంటి పరిస్థితులలోనే ఉందని అన్నారు. కేవలం ఐదు కోట్ల రూపాయలతో అప్పట్లో పనులు జరిగి ఉంటే ఇవాళ ఈ ప్రాంత రైతులకు సాగు నీరు అందేదని అన్నారు. అవుకు జలాశయం వద్ద కూడా గతంలో లీకేజిని జలవనరుల శాఖా అధికారులు పట్టీంచుకొని ఉంటే ఈ పరిస్థితి తలెత్తిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో రజాక్ బాష, రమేష్, చైతన్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర మండలి సభ్యుడికి సన్మానం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వైసీపీ రాష్ట్ర మండలి సభ్యుడిగా నియమితులైన గోపవరం సాయినాథ్ రెడ్డిని నంద్యాల 41వ వార్డు వైసీపీ మాజీ కౌన్సిలర్ శేషయ్య ఘనంగా సన్మానించారు. శేషయ్య మాట్లాడుతూ అంకిత భావంతో సాయినాథ్ రెడ్డి నాయకత్వం ఉంటుందని అన్నారు. ఆయన నియామకం జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సాయినాథ్ రెడ్డి కృషి ఆదర్శనీయమని అన్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో పని చేసే వారికి ఇది ప్రేరణాత్మకమని అన్నారు. సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నమ్మకానికి తగ్గట్లుగా పని చేస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సాయినాథ్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

# నీటి సమస్య పరిష్కారం కోసం కృషి

**– టీడీపీ ఇంఛార్జీ రాఘవేంద్రరెడ్డి**


తాగునీటి బోర్లను ప్రారంభిస్తున్న టీడీపీ ఇంచార్జీ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** బుడగ జంగాల కాలనీకి తాగునీటి పరిష్కారం కోసం కృషి చేశామని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని బుడగ జంగాల కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్య ఉండేదని, సమస్య పరిష్కారానికి తాగునీటి బోర్లు వేయించి ప్రారంభించడం జరిగిందన్నారు. మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, సర్పంచ్ ఇందిరమ్మలు తమ దృష్టికి తీసుకురావడంతో తాగునీటి పరిష్కారం కోసం కృషి చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కాలనీలో సుమారు 50 కుటుంబాలు నివాసం చేస్తున్నారని తెలిపారు. నీటి సమస్య అధికంగా ఉండడంతో 1.50లక్షలతో రెండు బోర్లు వేయించి రెండు గుమ్మిలను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి, టీడీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, సతీష్ నాయుడు, రామకృష్ణ, మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, రామలింగ, వేమిరెడ్డి, జెడ్పిటీసీ లక్ష్మయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 7న గూడూరులో వాల్మీకి జయంతి ఉత్సవాలు


గూడూరులో వాల్మీకి దేవాలయం వద్ద సంఘు పెద్దలు

**గూడూరు మేజర్ న్యూస్ :** గూడూరు పట్టణంలో ఈనెల 7న శ్రీ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆదివారం వాల్మీకి సంఘం అధ్యక్షుడు పుట్టపాశం బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి దేవాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు పూజ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.సాయంత్రము నాలుగు గంటలకు మహర్షివిగ్రహాన్ని పట్టణంలో ఊరేగింపు కార్యక్రమం జరపనున్నామన్నా రు. వాల్మీకులు ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివచ్చి జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గిడ్డయ్య,, సెక్రటరీ కొండమీద కేశవులు, జాయింట్ సెక్రటరీ మూల గేరి మద్దిలేటి, కోశాధికారిఉరుకుంద, విజయకుమార్,అడిషనల్ సెక్రటరీ పోలకల్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సిఎస్ఐ చర్చి ఎదురుగా, ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన, బస్టాండు సెంటర్‌లో మొబైల్ ఐఈసి స్టాల్ ఏర్పాటు చేసి కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టిఐ ప్రోగ్రామ్ మేనేజర్ జుల్ఫికర్ అలీఖాన్ మాట్లాడుతూ హెచ్‌ఐవి ఎయిడ్స్ నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ముఖ్యంగా మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంపై అవగాహన పెంచుకుని హెచ్‌ఐవి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణం కొరకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు జయపాల్, సిఎస్ఐ చర్చి పాస్టర్ సునీల్, ఓఆర్‌డబ్ల్యూ ఈశ్వరమ్మ, రాణెమ్మ, నాగేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రైవేట్ పాఠశాలలకు అవార్డులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లకు ఉత్తమ అవార్డులు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన కార్యక్రమంలో నంద్యాలకు చెందిన రవి కిండర్ గార్డెన్ పాఠశాల కరస్పాండెంట్ పడకండ్ల సుబ్రమణ్యం అప్పా లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ పొలిటికల్ వింగ్ సలహాదారుడిగా ఉన్న సుబ్రమణ్యం అవార్డు అందుకోవడంతో పలువురు కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.

**నంద్యాల కరుణామయ పాఠశాలకు.. :** నంద్యాల కరుణామయ పాఠశాల కరస్పాండెంట్, రాయలసీమ రీజియన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండె దస్తగిరికి అప్పా ఐకాన్ అకాడమిక్ అచీవర్స్ అవార్డును అందజేశారు.




# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం చేస్తున్న సభ్యులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యలలో ఆర్థిక సహాయం చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైఫుల్లా, కార్యదర్శి మేఘనాథ్‌రెడ్డిలు తెలిపారు. ఆదివారం స్థానిక చిన్మయ విద్యాలయంలో వారి విలేకరులతో మాట్లాడుతూ, పట్టణానికి చెందిన నాగరాజు, రేణుకల సంతానమైన హిందు అనే అమ్మాయి ఉచిత ఎంబిబిఎస్ సీటు సాధించి అడ్మిషన్ ఫీజుల కొరకు రోటరీక్లబ్ తరఫున రూ.16,750లు, బిటెక్ చదివేందుకు రంగముని, సంధ్యల కుమారుడు నవీన్‌కు రూ.16,750లు, పదవ తరగతి చదువుతున్న ఆలియా అనే విద్యార్థినీ తల్లి షాహీన్కు రూ.12వేలు నగదు అందజేయడం జరిగిందని తెలిపారు. చదువుపై ఎంతో ఆసక్తి కలిగి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్న విషయం విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తీసుకురావడంతో రోటరీక్లబ్ సభ్యులందరూ వెంటనే స్పందించి వారికి మొత్తం రూ.45వేలు సహాయంగా అందజేయడం జరిగిందన్నారు. రోటరీక్లబ్ ద్వారా సామాజిక సేవలతోపాటు విద్యార్థులు దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలను, ఉచిత మెడికల్ క్యాంపులు లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి యేటా నిర్వహించే జోనల్ స్థాయి త్వరలోనే ఆదోని డివిజన్ స్థాయి ఇండోర్, అవుట్ డోర్ క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, విట్టా మురళీ, రాయచోటి సుబ్బయ్య, సునీల్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, వినోద్‌జైన్, ప్రశాంత్ గాంధీ, హితేష్, సందీప్‌రెడ్డి, కౌశిక్, సాబీర్, రాజేష్, హుసేన్ బాషా, తదతరులు పాల్గొన్నారు.

# ఘనంగా నంది రైతు సమాఖ్య రజతోత్సవ వార్షికోత్సవం

**-నంది రైతు సమాఖ్య రజతోత్సవ సంచిక ఆవిష్కరణ..**
**-రైతు సమస్యల పరిష్కారానికి సమాఖ్య కృషి ప్రశంసనీయం**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** రైతులు సంఘీభావంగా ఉండి సమస్యలపరిష్కారం కోసం కృషి చేయాలని మాజీ పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం నంది రైతు సమాఖ్య రజతోత్సవ వార్షికోత్సవం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంది రైతుసమాఖ్య 25సంవత్సరాల ప్రత్యేక వార్షిక సంచికను అతిథులు, రైతులు,రైతునాయకులు ఆవిష్కరించారు.నందిరైతు సమాఖ్య ముఖ్య సలహాదారులు డాక్టర్ రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోమాజీ పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచా మాట్లాడుతూ రైతు సంఘాల కృషితో గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం సాధ్యమైందని అలాగే గిట్టుబాటు ధరల కోసం సమాఖ్య కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టడానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. డా. రవీంద్రనాథ్ మాట్లాడుతూ 25 సంవత్సరాల పాటు నంది రైతు సమాఖ్య రైతాంగం యొక్క సామాజిక ఆర్థిక స్థితిగతులు అభివృద్ధి పరచడానికి అనేక సదస్సులు నిర్వహించిందన్నారు. రైతు సంక్షేమానికి, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంత రైతుల అభ్యున్నతికి కృషి చేసిందన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ భాష మాట్లాడుతూ రైతులకు సరసమైన ధరలతో నాణ్యత కలిగిన ఎరువులు పురుగుమందులు అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. డ్రోన్ వినియోగం లాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని మంచి దిగుబడులు పెంచడానికి రైతు సమాఖ్య రైతులకు తగు సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రధాన వక్త డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులు మాట్లాడుతూ రైతు సమాఖ్య రైతులకు వివిధ పంటలపై సమగ్ర సస్యరక్షణ ,అధిక దిగుబడులకు సూచనలిచ్చి శాస్త్రవేత్తల సహకారంతో రైతులను చైతన్యవంతులుగా తయారు చేయడం అభినందనీయం అన్నారు. రైతు నాయకులు రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం, పోతిరెడ్డిపాడు జలాశయాల నీటిని రాయలసీమ రైతులకు సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా పరిమితిని పెంచాలన్నారు.. రైతు సమాఖ్య ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ ఓబుళపతి మాట్లాడుతూ నంది రైతు సమాఖ్య 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విడుదల చేసిన రజతోత్సవసంచికలో రైతాంగానికి ఉపయోగపడే పలు వ్యాసాలు, శాస్త్రవేత్తల సూచనలు పొందుపరిచామన్నారు.. కార్యక్రమంలో వ్యవసాయ రంగంలో విశేష కృషి చేస్తున్న మహిళా రైతులు పద్మావతమ్మ, గోవిందమ్మలను సత్కరించారు . కార్యక్రమంలో సమాఖ్య తదుపరి అధ్యక్షునిగా బివి రామసుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు శివరామకృష్ణారెడ్డి, శివారెడ్డి, అనుపూరు రామ సుబ్బారెడ్డి, రఫీ, హరినాథ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, డివి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ క్రీడాకారిణి పబ్బతి చిన్మయిశ్రేయ ఔదార్యం



మహిళా వికలాంగులకు ఆర్థిక సాయం అందజేస్తున్న క్రీడాకారిణి పబ్బతి చిన్మయి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఫెన్సింగ్ క్రీడాకారిణి పబ్బతి చిన్మయి శ్రేయ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు వికలాంగులకు తనవంతు సాయం అందించడం ఆ చిన్నారి ఔదార్యం అందరిని ఆకట్టుకుంది. తండ్రి పబ్బతి వేణు రాజకీయంగా, రియల్ ఎస్టేట్ రంగంలో పదిమందికి సాయం చేస్తుండగా అదే బాటలో ఆయన కూతురు పబ్బతి చిన్మయిశ్రేయ కూడా నడుస్తుండడం అందరినీ ఆదర్శం. ఆర్యవైశ్య ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కార్యాలయంలో అంతర్జాతీయ ఫెన్సింగ్ క్రీడాకారిణి పబ్బతి చిన్మయి శ్రేయకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుతు సముద్రాల జనార్ధన్, సభ్యులు ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు పబ్బతి వేణుగోపాల్, న్యాయవాది అపర్ణ దంపతులకు శాలువా కప్పి సత్కారం చేశారు. అనంతరం ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు వికలాంగులకు ఆర్థిక సాయాన్ని పబ్బతి చిన్మయ అందజేశారు. ఈసందర్భంగా చిన్మయి మాట్లాడుతూ ఆర్జునుడికి శ్రీకృష్ణుడిలా తల్లి, తండ్రి, గురువు తనకు ముందుండి శిక్షణను అందించడంలో ఈ విజయాన్ని సాధించగలిగానన్నారు.ప్రపంచంలోనే భగవద్గీత సారం మించినది ఏదీ లేదన్నారు. జనార్ధన్ మాట్లాడుతూ కేవలం ఫెన్సింగ్ క్రీడలోనే కాక అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే కాకుండా కూచిపూడి, భగవద్గీత పఠనం తదితర సాంస్కృతిక రంగాలలో చిన్మయి రాణించడం రాయలసీమలోనే కాదు మరెక్కడా ఏ క్రీడాకారిణి లేరని ఆల్‌రౌండర్ ప్రతిభ ఉండకపోవచ్చని కొనియాడారు.

# ఇరువర్గాల మధ్య ఘర్షణ

**:- స్టేషన్‌కు చేరిన పంచాయతీ**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి పంచాయతీ పోలీస్ స్టేషన్‌కు చేరింది. వివరాల మేరకు మార్కెట్ యార్డు డైరెక్టర్ చిన్నమ్మ కుమారుడు నాగార్జునను వడ్డేగేరికి చెందిన ఐదుమంది గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి వద్దకు వచ్చి చితకబాదిన సంఘటన నగరంలోని వన్ టౌన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ దాడిలో నాగార్జున తీవ్ర గాయాలపాలయ్యా డు. ఈ దాడికి ముందు శనివారం రాత్రి 10గంటల సమయంలో నగరంలో టుటౌన్ పరిధిలోని డివిఆర్ వద్ద నాగార్జున మనుషులు బుధవార పేటకు చెందిన నరేష్ అనే వ్యక్తిపై దాడి చేయగా తలకు తీవ్ర గాయమైనట్లు సమాచారం. నరేష్‌పై దాడి చేయడంతో నరేష్ స్నేహితులు వడ్డే గేరికి చెందిన నాగార్జునపై దాడి చేశారు. ఇరువర్గాల వారు స్టేషన్‌లకు వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టుటౌన్, వన్ టౌన్‌లో ఇరువురిపై కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.

సూర్య సోమవారం 06 అక్టోబరు 2025

# ఎకానమి

APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

PREVIOUS QUESTIONS

**1. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్‌డిజిలు) కి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. 10వ లక్ష్యాన్ని సాధించడానికి యువకులకు సమాన వేతనం మరియు మంచి పనిని ప్రోత్సహించే ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం సంస్కరణ అవసరం.

2. భారతదేశంలో యస్‌డిజిల పర్యవేక్షణను సులభతరం చేయడానికి నీతి ఆయోగ్ నేషనల్ ఇండికేటర్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఎఫ్)ను అభివృద్ధి చేసింది.

3. మిషన్ లైఫ్ స్థిరమైన వినియోగం మరియు ఉత్పత్తి రెండింటికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వ మరియు పారిశ్రామిక విధానాన్ని ప్రభావితం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది.

4. 4వ సుస్థిర అభివృద్ధి లక్ష్యము యస్‌డిజి4)లో పొందుపరచిన గ్లోబల్ సిటిజన్‌షిప్ భావన అనేది మెరుగైన లేబర్ మార్కెట్‌లను సులభతరం చేసే ఉద్దేశ్యంతో దేశాలలో అనువైన పౌరసత్వ హక్కులను సూచించే సూచన పదం.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. అన్నీ 2. 1,2 మరియు 4
3. 3 మాత్రమే 4. 2 మరియు 4

**2. మానవ అభివృద్ధికి సంబంధించి క్రింది ప్రకటనలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. తలసరి స్థూల జాతీయ ఆదాయం (జిఎన్ఐ) ఒకే స్థాయిలో ఉన్న రెండు దేశాలు కానీ వివిధ మానవ అభివృద్ధి ఫలితాలతో ముగియడం అభివృద్ధి కంటే వృద్ధి యొక్క ప్రాముఖ్యతను సూచిస్తుంది.

2. అసమానతపై దేశం యొక్క స్కోర్ సర్దుబాటు చేయబడిన మానవ అభివృద్ధి సూచిక (ఐహెచ్‌డిఐ) ప్రజలలో అసమానత లేనప్పటికీ దాని మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) వలె ఉండదు.

3. లింగ అభివృద్ధి సూచిక (జిడిఐ)లో, 1 కంటే తక్కువ విలువలు పురుషుల కంటే మహిళలకు అధిక అభివృద్ధిని సూచిస్తాయి.

4. ప్లానెటరీ ప్రెషర్స్ - అడ్జస్ట్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (పిహెచ్‌డిఐ) తరాల మధ్య అసమానత (ఇంటర్ జెనరేషన్ అసమానత) పై దృష్టి సారిస్తుంది, అదే విధంగా అసమానత - సర్దుబాటు చేసిన మానవ అభివృది సూచిక (ఐహెచ్‌డిఐ) తరంలోని వివిధ సమూహాల మధ్య అసమానత పై దృష్టి పెడుతుంది.

5. మానవ అభివృద్ధి నివేదిక 2021-22 ప్రకారం, ఒక కొత్త అనిశ్చిత సంక్లిష్టత ఏర్పడుతోంది, ఇందులో మూడు కొత్త ఆందోళనలు ఉన్నాయి. గ్రహాల మార్పులు, విస్తృతమైన సామాజిక పరివర్తనలు మరియు ధ్రువణ సమాజాలు.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 4 మరియు 5 2. 1,3 మరియు 5
3. 2 మరియు 3 4. 1,2 మరియు 4

**3. ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జోక్యాలకు సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. డిస్ట్రిక్ట్ హబ్ ద్వారా స్పెషలిస్ట్ సేవలను పొందేందుకు అన్ని ఆయుష్మాన్ భారత్ హెల్త్ , వెల్నెస్ సెంటర్లలో టెలిమెడిసిన్ సౌకర్యం అందుబాటులో ఉంది.

2. కుటుంబ వైద్యుల పథకాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో (పిహెచ్‌సి) అనుసంధానించాల్సిన అవసరం లేకుండా ఒక స్టాండ్ ఎలోన్ ప్రాజెక్టుగా అమలు చేయడానికి ప్రణాళిక చేయబడింది.

3. కుటుంబానికి సంవత్సరానికి ఆదాయ పరిమితిని రూ. 2.5 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచడం ద్వారా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పునరుద్ధరించబడినది.

4. ఆరోగ్య ఆసరా పథకం కొన్ని అర్హత షరతులతో ఆపరేషన్ అనంతరం జీవనోపాధి భత్యాన్ని అందించడానికి ఉద్దేశించబడినది.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1. మరియు 4 2. 2,3 మరియు 4
3. 3 మరియు 4 4. 1,3 మరియు 4

**4. ఆంధ్రప్రదేశ్‌లో రవాణా మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించి క్రింది ప్రకటన / ప్రకటనలలో ఏది/ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. కృష్ణానదిపై ముక్త్యాల మరియు మద్దిపాడు మధ్య ఆంధ్రప్రదేశ్‌లో మొదటి నదీ ప్రవాహ ప్రాజెక్టు ప్రతిపాదించబడినది.

2. నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) నుండి సేకరించిన కార్పస్ ఫండ్‌తో భోగాపురం ఇంటర్నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభించబడినది.

3. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల పెట్టుబడులు ఓడరేవులు మరియు పారిశ్రామిక కారిడార్ల వంటి వ్యూహాత్మక పెట్టుబడులకు సంబంధించి మాత్రమే అమలు చేయబడతాయి, కానీ సమాజ ఆస్తులకు సంబంధించి కాదు.

4. సేతు బంధన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో రైల్



ఓవర్ బ్రిడ్జ్‌లు అభివృద్ధి చేయబడు తున్నాయి.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 1,2 మరియు 3 2. 4 మాత్రమే
3. 1 మరియు 4 4. 2 మాత్రమే

**5. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానం 2023-27కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

1. రాష్ట్ర జిడిపిలో పరిశ్రమల ద్వారా కనీస సహకారం 25% సాధించడానికి

2. 2 వారాల్లో ఎండ్-టు-ఎండ్ ఫెసిలిటేషన్ అందించడానికి

3. సాధనకు సంబంధించిన పది ప్రాధాన్యతలను ఊహించడం

4. పెట్టుబడుల కోసం ప్లగ్ & ప్లే స్టేట్‌గా మారడం పై దృష్టి పెట్టడానికి

5. దరఖాస్తు అందిన తర్వాత 2 వారాల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ లిమిటెడ్) (ఎపిఐఐసి) ద్వారా భూమి కేటాయింపును నిర్ధారించడం.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2,3 మరియు 5 2. 1, 2, 3 , 5
3. 5 మాత్రమే 4. 3 మరియు 4

**6. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా పాలసీ 2023 కి సంబంధించి క్రింది ప్రకటనలలో ఏవి చెల్లుబాటు అవుతాయి?**

1. రాబోయే ఐదేళ్లలో 1 ఎమ్‌పిటిపి (సంవత్సరానికి మిలియన్ టన్నులు) సామర్థ్యం వరకు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లేదా 2.0 ఎమ్‌టిపిఎ సామర్థ్యం వరకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని లక్ష్యంగా చేసుకోవడం లక్ష్యం.

2. న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్ఆర్ఇడిసిఎపి) (కొత్త మరియు పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ, ఎ.పి. లిమిటెడ్) ఈ పాలసీ కింద నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.

3. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ద్రవ నత్రజని నిల్వ చేయడానికి మౌలిక సదుపాయాలు ఉన్నాయి. వీటిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి గ్రీన్ హైడ్రోజన్ నిల్వ చేయడానికి ఉపయోగించవచ్చు.

4. థర్డ్-పార్టీ / పవర్ ఎక్స్ఛేంజ్ నుండి పునరుత్పాదక శక్తి మరియు/ లేదా బయోమాస్‌ని ఉపయోగించడం ద్వారా గ్రీన్ హైడ్రోజన్ / గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తిని పాలసీ నిషేధిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి :

1. 2 మరియు 3 2. 1 మరియు 4
3. 1,2 మరియు 3 4. 3 మరియు 4

**జవాబులు :**

1)3 2)1 3)4 4)3 5)2 6)1

# జనరల్ సైన్స్

APPSC, TSPSC DSC SI of Police

**1. ఫ్రిజ్ నుండి తీసిన ఆపిల్ కంటే పుచ్చకాయ ఎక్కువ సేపు చల్లగా ఉండటానికి కారణం?**

1. అది పరిమాణంలో పెద్దగా ఉంటుంది కాబట్టి ఎక్కువ పదార్థం కలిగి ఉంటుంది.
2. అది ఎక్కువ విశిష్ట ఉష్ణం ఎక్కువగా ఉండే నీటిని కలిగి ఉంటుంది.
3. వాతావరణంలో ఉండే వేడిని పరావర్తనం చేసే ఆకుపచ్చ రంగును ఎక్కువగా కలిగి ఉంటుంది.
4. ఉష్ణాన్ని లోపలకు ప్రవేశింపనీయని దళసరి తొక్కను కలిగి ఉంటుంది.

**2. కింది వాటిలో ఏ శబ్ద పౌనఃపున్యము సాధారణ మానవ చెవికి వినిపించదు?**

1. 25 2. 1200
3. 15000 4. 30000

**3. వెన్న తీసిన పాల యొక్క విశిష్ట సాంద్రత ఎంత?**

1. వెన్న తీయని పాలకంటే ఎక్కువ
2. వెన్న తీయని పాలకంటే తక్కువ
3. ఏమీతేడా ఉండదు
4. విశిష్ట సాంద్రత నీటి కంటే తక్కువ

**4. క్రింది వానిలో ఏది సమానమైన బరువును పోల్చినపుడు ఎక్కువ కెఫిన్‌ను కలిగి ఉంటుంది?**

1. కాఫీ బీన్స్ 2. తేయాకు
3. కాఫీ చాక్లెట్ 4. మిల్క్ చాక్లెట్

**5. ఒక శాంకవ కుప్పెలో ఉన్న జింక్‌కు హైడ్రాలిక్ ఆమ్లాన్ని కలిపి మండుతున్న అగ్గిపుల్లను కుప్పె ముఖ ద్వారం వద్ద ఉంచితే ఏం జరుగుతుంది?**

1. కుప్పెలోని వాయువు దహనం కావడం వల్ల




మంట అంటుకుంటుంది.
2. అగ్గిపుల్ల ఆరిపోతుంది.
3. అగ్గిపుల్ల మామూలుగా మండుతుంది
4. అగ్గిపుల్ల బలహీనంగా మండుతుంది.క

**6. అమెరికాలోని లిబర్టీ విగ్రహం ఆకుపచ్చ రంగులో ఉండడానికి కారణం?**

1. రాగి క్షయకరణము
2. రాగి ఆక్సీకరణ చెందడం
3. ఆకుపచ్చ పెయింట్ ఉపయోగించడం
4. ప్రతి 30 ఏళ్ళకు ఒకసారి రంగు పాలిష్ వేస్తారు.

**7. క్రింది వానిలో ఏ మొక్కల్లో పత్రహరితము ఉండదు?**

1. నాగజెముడు పొర (కాక్టస్)
2. ఆర్కిడ్
3. బంగారుతీగ (కస్కూట లేక డాడర్)
4. అత్తిపత్తి

**8. క్రింది వానిలో ఏది పుట్టుకతో వచ్చే వ్యాధి?**

1. సికిల్ సెల్ రక్తహీనత 2. కుష్టు
3. పార్కిన్‌సన్ వ్యాధి 4. క్రోన్ వ్యాధి

**9. కండర పుష్టికి అథ్లెటిక్ క్రీడాకారులకు ఇది కావాలి?**

1. అధిక కాలరీలు కలిగిన ఆహారం
2. అధిక విటమిన్‌లు కలిగిన ఆహారం
3. అధిక గ్లూకోజ్ కలిగిన ఆహరం
4. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం

**10. మానవ ఊపిరితిత్తిలోని శ్వాసనాళాలను మొత్తాన్ని విడదీసి పరిస్తే అది ఎంత విస్తీర్ణం అవుతుంది?**

1. పెద్ద స్టేడియం 2. టెన్నిస్ కోర్టు
3. ఫుట్‌బాల్ మైదానం 4. చిన్న గది

**11. ఒక చెక్కముక్క మరియు ఒక ఇనుపముక్కలను కింది వానిలో 15 నిమిషాల పాటు ఉంచి బయటకి తీసి స్పృశిస్తే ఏది చల్లగా ఉంటుంది?**

1. చెక్క 2. ఇనుము
3. రెండూ చల్లదనములో సమానంగా ఉంటాయి
4. వాతావరణంపై ఆధారపడి ఉంటుంది.

**12. సున్నపురాయిని (కాల్షియం కార్బోనేట్) పరీక్ష నాళికలో ఉంచి సారాయి దీపంతో వేడిచేస్తూ, ఒక మండే అగ్గిపుల్లను పరీక్ష నాళిక ముఖం వద్ద ఉంచినపుడు ఏం జరుగుతుంది?**

1. మంట ఆరిపోతుంది
2. అగ్గిపుల్ల మరింత ప్రకాశవంతంగా మండుతుంది
3. అగ్గిపుల్ల అదే ప్రకాశంతో మండుతుంది
4. అగ్గిపుల్ల ఆరిపోతుంది.

**13. ముక్కిపోవటం ఒక**

1. క్షయకరణ చర్య 2. ఆక్సీరణ చర్య
3. తటస్థీకరణ చర్య
4. ఇచ్చిన సమాధానాలు ఏవీ కావు

**14. వాహనాలకు ఉండే రియర్ వ్యూ మిర్రర్**

1. సమతల అద్దం
2. పుటాకార అద్దం 3. కుంభాకార అద్దం
4. సగం పుటాకార, సగం కుంభాకార అద్దం

**జవాబులు :**

1)2, 2)4, 3)1, 4)2, 5)1, 6)2, 7)3, 8)1, 9)4, 10)2, 11)311)2, 12)1, 13)2, 14)3

APPSC, TGPSC Group-1, 2, DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

# ధన్‌ఖడ్ రాజీనామా

**14వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి 21-07-2025న రాజీనామా చేశారు. రెండేళ్ల పదవీకాలం ఉన్నా ఆయన పదవి నుంచీ వైదొలగటం సంచలనం సృష్టించింది. రాజ్యసభ చైర్మన్ కూడా ఐన ఉపరాష్ట్రపతి తన పదవీ కాలానికి ముందే రాజీనామా చేయటం స్వతంత్ర భారత చరిత్రలో ఇది మూడోసారి. ఈ వివరాలు తెలుసుకుందాం...**

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ 21-07-2025న రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలి రోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన రాత్రికల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాలవల్లే తాను పదవి నుంచి వైదొలగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించుతున్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు 10 వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు.

**స్వతంత్ర భారత చరిత్రలో మూడో వ్యక్తి..**

స్వతంత్ర భారత చరిత్రలో ఉప రాష్ట్రపతి పదవిలో ఉండి పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసిన వారిలో ధన్‌ఖడ్ మూడో వారు. అంతకుముందు ఇద్దరు రాజీనామా చేశారు. వారిలో వి.వి.గిరి రాష్ట్రపతి పదవికి పోటీ చేయడం కోసం రాజీనామా చేశారు. రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన భైరాన్‌సింగ్ షెకావత్ తన పదవీ కాలానికి నెల ముందుగా రాజీనామా చేశారు.

- రాజ్యాంగంలోని 67(ఎ) ప్రకారం ఆయన రాజీనామా చేశారు.
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యాంగంలోని అర్టికల్ 68వ నింబంధన ప్రకారం ఉపరాష్ట్రపతి రాజీనామా చేసినా, మరణించినా, ఇతర కారణాల వలన ఖాళీ అయిన వెంటనే ఎన్నికలు జరగాల్సి ఉంది.
- ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వారు మిగిలిన కాలానికి కాకుండ ఐదేళ్ల వరకు పదవీలో ఉంటారు.
- ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయిన 60 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలి.

**భారత ఉపరాష్ట్రపతి- రాజ్యాంగ నిబంధనలు**

- **ఆర్టికల్ 63** - భారత ఉపరాష్ట్రపతి ఉంటారు
- **ఆర్టికల్ 64** - ఉపరాష్ట్రపతి మరే ఇతర వేతనంతో కూడిన పదవిని నిర్వహించరాదు మరియు కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ యొక్క వాస్తవిక చైర్మన్ గా పనిచేస్తారు.
- **ఆర్టికల్ 65** - కార్యాలయంలో స్వల్ప ఖాళీలు ఉన్నప్పుడు లేదా లేదా రాష్ట్రపతి లేనప్పుడు, ఉపరాష్ట్రపతి తన కోసం భర్తీ చేస్తారు
- **ఆర్టికల్ 66** - పార్లమెంటు ఉభయ సభల ప్రతినిధులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు. ఉపరాష్ట్రపతి ప్రతినిధుల సభలో గానీ, ఏ రాష్ట్ర శాసనసభలో గానీ పనిచేయడానికి అనుమతి లేదు.
- **ఆర్టికల్ 67** - నియమితులైన నాటి నుంచి ఉపరాష్ట్రపతి పదవిలో అయిదేళ్ల పాటు ఉండాలి.
- **ఆర్టికల్ 68** - పదవీకాలం ముగియకముందే ఉపరాష్ట్రపతి పదవీకాలం ముగియడంతో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఓటింగ్ నిర్వహించాలి.
- ఉప రాష్ట్రపతి మరణం, రాజీనామా లేదా తొలగింపుతో మిగిలిపోయిన ఖాళీలను భర్తీ చేయడానికి వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి.
- **ఆర్టికల్ 69-** ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి ముందు లేదా ఆ హోదాలో తాను నామినేట్ చేసిన వ్యక్తి ముందు ప్రమాణం చేయాలి.
- **ఆర్టికల్ 70-** ఇతర అత్యవసర పరిస్థితుల్లో రాష్ట్రపతి విధులు నిర్వర్తిస్తారు.




**ఉపాధ్యక్షుడి గురించి వివరాలు**

- దేశంలో ఇప్పటిదాకా 16 సార్లు ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరగగా నాలుగు సార్లే ఏకగ్రీవమైంది.
- ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాథక్, మహ్మద్ హిదాయుతుల్లా, శంకర్ దయాళ్ శర్మ,
- అత్యధిక కాలం పనిచేసిన ఉపరాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మద్ అన్సారీ – 10 సంవత్సరాలు
- రెండు సార్లు రాష్ట్రపతులుగా పనిచేసినది సర్వేపల్లి రాధాకృష్ణన్, మహ్మమద్ అన్సారీ
- అతి తక్కువ కాలం పనిచేసిన రాష్ట్రపతి వివిగిరి 1 సంవత్సరం 355 రోజులు
- తొలి దళిత ఉపరాష్ట్రపతి కెఆర్.నారాయణన్
- ఉపరాష్ట్రపదవి నిర్వహించి రాష్ట్రపతి పదవికి పోటీ చేసి ఓడిపోయిన ఏకైక వ్యక్తి భైరాన్ సింగ్ షెకావత్
- పదవికి తొలి సారిగా రాజీనామ చేసిన ఉపరాష్ట్రపతి - వి.వి.గిరి
- ఉపరాష్ట్రపతి పదవికి పదవీకాలంలో రాజీనామా చేసినది- వి.వి.గిరి, భైరాన్ సింగ్ షెకావత్, జగదీప్ ధన్‌ఖడ్

**ఉపరాష్ట్రపతిగా పనిచేసి రాష్ట్రపతులుగా పనిచేసిన వారు**

సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వి.వి.గిరి, ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్.

- స్వాతంత్ర్యానంతరం జన్మించిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్
- పదవీకాలంలో మరణించిన ఉపరాష్ట్రపతి కృష్ణకాంత్
- అధ్యక్షులుగా ఎన్నికయ్యాక ఆర్.వెంకట్రామన్, శంకర్ దయాళ్ శర్మ, కె.ఆర్.నారాయణన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.
- రాజ్యసభలో నామినెటెడ్ సభ్యులకు ఓటు హక్కు ఉంటుంది.

**ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానం**

- పార్లమెంట్ ఉభయసభలో సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకొంటారు.
- లోక్‌సభలో ప్రస్తుతం 542 మంది సభ్యులున్నారు. పశ్చిమ బెంగాల్ లోని బసీర్ హాట్ సీటు ఖాళీగా ఉన్నది.
- రాజ్యసభలో 240 మంది ఉన్నారు. 5 సీట్లు ఖాళీగా ఉన్నాయి.

**పార్లమెంట్ సభ్యుల వివరాలు**

లోక్‌సభ ప్రస్తుత సభ్యుల సంఖ్య 543. రాజ్యసభలో గరిష్టంగా 250 మంది సభ్యులు ఉంటారు, కానీ ప్రస్తుత సభ్యుల సంఖ్య 245. వీరిలో 233 మంది రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు, మరియు 12 మంది రాష్ట్రపతి నామినేట్ చేయబడతారు.

- లోక్‌సభలో గరిష్ట బలం- 550 (రాష్ట్రాల నుండి 530, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 20)
- ఎన్నుకోబడిన సభ్యులు 543

**రాజ్యసభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 133, ఇండియా కూటమి 78, ఇతరులు 29, ఖాళీలు 5

**లోక్‌సభలో సభలో ప్రస్తుత బలబలాలు**

- ఎన్డీయే 293, ఇండియా కూటమి 234, ఇతరులు 15, ఖాళీలు 1
- నలుగురు నామినేటెడ్ సభ్యులతో కలిపి ఉభయ సభల మొత్తం సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మొత్తంగా 422 మంది సభ్యులు ఎన్డీయేకు అనుకూలంగా ఉన్నారు. అంటే నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే అభ్యర్ధి ఎన్నిక లాంఛనమే.

## ఉపరాష్ట్రపతులుగా పనిచేసిన వ్యక్తుల వివరాలు

| ఉపరాష్ట్రపతి | రాష్ట్రం | పదవీకాలం | పోటీ అభ్యర్థి |
|---|---|---|---|
| 1. సర్వేపల్లి రాధాకృష్ణన్ | తమిళనాడు | 1952-1962 | ఏకగ్రీవం |
| 2. జాకీర్ హుస్సేన్ | ఆంధ్రప్రదేశ్ | 1962-1967 | ఎన్.సి.సమంత్సిన్హార్ |
| 3. వివి.గిరి | ఒడిశా | 1967-1969 | మహ్మమద్ హబీబ్ |
| 4. గోపాల్ స్వరూప్ పాథక్ | ఉత్తర ప్రదేశ్ | 1969-1974 | ఏకగ్రీవం |
| 5. బి.డి.జెట | కర్ణాటక | 1974-1979 | నిరల్ ఎనెమ్ హోరో |
| 6. మహ్మమద్ హిదాయితుల్లా | మధ్యప్రదేశ్ | 1979-1984 | ఏకగ్రీవం |
| 7. రామస్వామి వెంకట్రామఎ | తమిళనాడు | 1984-1987 | బిసి కాంబ్లే |
| 8. శంకర్ దయాళ్ శర్మ | మధ్యప్రదేశ్ | 1987-1992 | ఏకగ్రీవం |
| 9. కె.ఆర్.నారాయణన్ | కేరళ | 1992-1997 | కాకా జోగిందర్ సింగ్ |
| 10. కృష్ణకాంత్ | పంజాబ్ | 1997-2022 | సుర్జీత్‌సింగ్ బర్నాల్ |
| 11. బైరోన్ సింగ్ షెకావత్ | రాజస్థాన్ | 2002-2007 | సుశీల్ కుమార్ సిండే |
| 12. మహ్మద్ అన్సారీ | పశ్చిమబెంగాల్ | 2007-2012 | నజ్మా హెప్తుల్లా |
| మహ్మద్ అన్సారీ | | 2012-2017 | జశ్వంత్ సింగ్ |
| 13. వెంకయ్య నాయుడు | ఆంధ్రప్రధేశ్ | 2017-2022 | గోపాల కృష్ణ గాంధీ |
| 14. జగదీప్ ధన్‌ఖడ్ | రాజస్థాన్ | 2022-2025 | మార్గరెట్ అల్వా |

### జగదీప్ ధన్‌ఖడ్ రాజకీయ ప్రస్థానం

- **జననం :** మే18,1951న రాజస్థాన్‌లోని ఝుంఝును జిల్లాలోని కితానా గ్రామంలో హిందూ రాజస్థానీ కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గోకల్‌చంద్, కేసరీ దేవి.
- 1979లో రాజస్థాన్‌హైకోర్టులో లాయర్‌గా చేరిక
- 9వ లోక్‌సభ సభ్యుడిగా 1989-91 ఎన్నిక
- 1989లో జనతాదళ్ ఎంపిగా ఎన్నిక
- చంద్రశేఖర్ కేబినెట్‌లో పార్లమెంట్ వ్యవహారాల సహాయమంత్రిగా పని చేశారు.(1990-91)
- రాజస్థాన్ రాష్ట్ర శాసనసభ (1993-98) కు అజ్మేర్ కిషన్‌ఘడ్ నియోజకవర్గం నుండి శాసన సభ్యుడిగా ఎన్నిక.
- 2003లో బిజెపీలో చేరిక
- 2019-22 పశ్చిమ బెంగాల్ గవర్నర్ గా నియామకం.

అనంతారపు కృష్ణయ్య, డైరెక్టర్
శ్రీ సాయి కోచింగ్ సెంటర్, కోదాడ,
సూర్యాపేట (జిల్లా),
99487 50605



### శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డు

ప్రతిష్టాత్మక శ్రీదాశరథి కృష్ణమాచార్య అవార్డును 2025 సంవత్సరానికి ప్రముఖ కవి, వ్యాసకర్త అన్నవరం దేవేందర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జులై 22న దాశరథి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఈ సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తోంది. ఈ అవార్డును సాహిత్యరంగంలో విశేష సేవలు అందించిన కవులకు, రచయితలకు ప్రధానం చేస్తారు.

For Daily Current Affairs
శ్రీ సాయి కోచింగ్ సెంటర్,
YOU TUBE CHANNEL

సూర్య
సోమవారం 06 అక్టోబరు 2025

# కొత్తగా ఎన్నికైన ఛైర్మెన్‌లు మార్కెట్‌యార్డు అభివృద్ధికి కృషి చేయాలి – మంత్రి బి.సి

- బనగానపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ప్రమాణస్వీకారానికి హాజరైన మంత్రి బి.సి
- మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌గా ప్రమాణస్వీకారం చేసిన కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి
- కార్యకర్తల కష్టం మరువని టీడీపీ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె కోవెలకుంట్ల మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌ల ప్రమాణస్వీకారానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. బనగానపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌గా కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు వైస్ ఛైర్మెన్‌గా కొండు భూషన్నతో పాటు సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మార్కెట్‌యార్డు ఛైర్మెన్‌లు , మెంబర్లు, మార్కెట్‌యార్డుల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆంధ్రరాష్ట్ర ప్రజలకు మంచి రోజులు ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్రంలో సైకో పాలనలో బనగానపల్లె నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను నానా అవస్థలు పెట్టారని టీడీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కోసం పాటుపడిన ప్రతి కార్యకర్తకు పదవులు


ప్రమాణస్వీకారం చేస్తున్న కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి

దక్కుతున్నాయన్నారు. మార్కెట్‌యార్డు ఛైర్మెన్, సభ్యులకు అభినందనలను తెలిపారు. మార్కెట్‌యార్డు మరింత అభివృద్ధి చేయాలని రైతుల సంక్షేమం కోసం మరెన్నె మంచి నిర్ణయాలు తీసుకోవాలని వారు సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు దక్కుతాయన్నది నిజమని మరోసారి నిరూపించామని వారు తెలిపారు. బనగానపల్లె మార్కెట్‌యార్డులో 2014 నుండి 2019 వరకు రైతులకు ఉపయోగపడే విధంగా గిడ్డంగులు కట్టించామన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధిని చేయకపోగా అప్పటి భవనాలు ఇప్పటి వరకు అసంపూర్తిగా ఉండిపోయాయన్నారు. కాబట్టి ఇప్పుడు 60లక్షలతో మళ్లీ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.


నాగలితో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి

బనగానపల్లె నియోజకవర్గంలో ఆర్.అండ్.బి డిపార్ట్‌మెంట్ ప్రధాన రహదారుల మరమ్మత్తులు , డ్రైనేజి వ్యవస్థలు అభివృద్ధి కోసం 117 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. బనగానపల్లె ప్రజల చిరకాల స్వప్నమైన బైపాస్ రోడ్డు నిర్మిస్తున్నామని తెలిపారు. బనగానపల్లె టౌన్‌లో పారిశుధ్యం కోసం అండర్ డ్రైనేజి ప్రాజెక్టు 80 కోట్లు అవసరం కాగా ఇప్పటికే 50 కోట్లు ఖర్చు చేశామన్నారు. మొట్టమొదటిసారిగా 65లక్షలతో ఇంటి దగ్గరే కాంప్యాక్ట్ మిషన్ డస్ట్‌బిన్ ద్వార చెత్త సేకరణ నిర్వహిస్తున్నామన్నారు. జుర్రేరువాగు సుందరీకరణలో భాగంగా 14 కోట్లతో వాకింగ్ ట్రాక్ మరియు సుందరీకరణ పనులు ప్రారంభించి ఇప్పటికే 6.70 కోట్లు విడుదల చేశామని తెలిపారు. స్వచ్ఛా బనగానపల్లె కోసం సొంత నిధులను ఖర్చు చేస్తున్నామన్నారు. షాదీఖాన నిర్మాణానికి 1కోటి రూపాయల నిధులు మంజూరు చేయడమేకాకుండా సొంతంగా కోటి రూపాయలు కేటాయించి ముస్లీం సోదరులకు షాదీఖాన నిర్మాణం పూర్తి చేసి అందిస్తామన్నారు. వాటర్‌ప్లాంట్ కరెంటు బిల్లుల కోసం ప్రతి నెల లక్షల రూపాయలువ్యక్తిగతంగా చెల్లింపులు చేస్తున్నామన్నారు. బనగానపల్లెలో డిగ్రీ కళాశాల భవనాలు 5కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. సొంత నిధులతో దద్దనాల చెరువుకు నీరు లిఫ్టు చేస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి బెదిరించారని వాటిలో భాగంగా తాను కూడా జైలుకు వెళ్లవలసి వచ్చిందని అన్నారు. బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో బి.సి రాజారెడ్డి ఉచితంగా భోజనం పెడుతుంటే ఓర్వలేక ఆపిన ఘనత కాటసాని రామిరెడ్డిదేనన్నారు. అలాగే నకిలీ పట్టాలు ఇచ్చి క్లాత్‌మర్చంట్ అసోషియేషన్ వారిని మోసం చేశారని కార్పెంటర్ కాలనీ పేరుతో నకిలీ పట్టాలు ఇచ్చినది మీరు కాదా అని ప్రశ్నించారు. ఏదీ ఏమైనా కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.

# పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని పుల్లయ్య కాలేజీలో ఆదివారం జరుగుతున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల రాత పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయన్నారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల రాత పరీక్షలకు విశాఖపట్నం, కాకినాడ, గుం టూరు, కర్నూలు జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించారన్నారు. అందులో భాగంగా కర్నూలు పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఈ పరీక్షకు 261మంది హాజరయ్యారన్నారు. పేపర్–1 ఉదయం 10గంటల నుండి 1వరకు, పేపర్–2 మధ్యాహ్నం 2.30గంటల నుండి 2.30గంటల వరకు నిర్వహిం చారన్నారు. ఎక్కడా అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిబ్బందిని అప్రమ త్తం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు తాలుక సిఐ తేజమూర్తి వున్నారు.

# జిల్లా వ్యాప్తంగా కార్డన్‌అండ్ సెర్చ్

– 16 మోటర్ సైకిళ్లు, 20 మద్యం సీసాలు, 30 లీటర్ల నాటుసారా, 2 లారీలు స్వాధీనం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు. ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల పరిధిలోని ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు, అనుమానితుల గృహాల్లో తనిఖీలు నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని 16 మోటర్ సైకిళ్లు, 20 క్వార్టర్ బాటిళ్లు, 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గ్రానైట్ రవాణా చేస్తున్న 2 లారీలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసు తక్షణ సాయం కోసం 112కు ఫోన్ చేసి సాయం పొందాలని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం, ఆత్మకూరు టౌన్ ఇన్‌స్పెక్టర్ రాము, జూపాడుబంగ్లా ఎస్సై మల్లికార్జున, కోవెలకుంట్ల ఇన్‌స్పెక్టర్, సంజామల ఎస్సై, తదితరులు పాల్గొన్నారు.



లారీ స్వాధీనం చేసుకున్న పోలీసులు

# భూ వివాదాలకు కేంద్ర బిందువు 'నడిగడ్డ'

- తెర పైకి రోజుకో 'భూ వివాదం'
- తాజాగా టీడీపీ నాయకుడిపై దాడి
- ఒక బృందంపై ఇప్పటికే పోలీసులకు పలు ఫిర్యాదులు
- నమోదు కాని కేసులు
- కూటమి ప్రభుత్వంలో వైసీపీ నాయకుల హవా!

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల పాత పట్టణమైన నడిగడ్డ భూ వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. నడిగడ్డ పైభాగం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోంది. సుమారు వంద ఎకరాల్లో వెంచర్లు వెలిశాయి. ఆ ఆయా వెంచర్లకు వెళ్ళె రహదారులు భూ వివాదాలకు కారణమవుతున్నాయి. ఆ ప్రాంతంలో రోజుకో భూ వివాదం తెరపైకి వస్తుంది. తాజాగా టీడీపీ నాయకుడిపై కొందరు వైసీపీ నాయకులు దాడికి పాల్పడ్డారు. ఒక బృందంపై ఇప్పటికే ఒక పోలీసుస్టేషన్‌లో పలు ఫిర్యాదులు ఉన్నాయి. ఆ ఫిర్యాదులపై కేసులు నమోదు కాకపోవడం విశేషం. భూ వివాదాలు రోజు రోజుకు జఠిలంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటినా ఇంకా టీడీపీ ముసుగులోని వైసీపీ నాయకుల హవా సాగుతుంది. నాలుగు రోజుల క్రితం టీడీపీ నాయకుడిపై జరిగిన దాడి జిల్లా కేంద్రంలో పెద్ద దుమారాన్ని రేపుతోంది. దాడికి పాల్పడిన వారు వైసీపీ నాయకులని బాధితులు స్పష్టంగా చెబుతున్నారు. బాధితుల ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

నంద్యాల పాత పట్టణంలోని నడిగడ్డ ప్రాంతం రోజు రోజుకు విస్తరిస్తుంది. ఆ ప్రాంతంలో వెలసిన ఇళ్ల స్థలాల వెంచర్లకు వెళ్లే రహదారుల హక్కు అంశం భూ


నబీ నగర్‌లో యజమాని సామాగ్రిని నెరిపేసిన దృశ్యం

వివాదాలకు కారణమవుతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో రహదారులను హక్కు ప్రాతిపదికపైన పొందుతారు. ఇప్పటికే నడిగడ్డలోని రెండు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల వెంచర్లకు వెళ్లే రహదారులు మూసివేతకు గురయ్యాయి. రహదారుల స్థలం ఒకరిదైతే మరి కొందరు సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇంటి స్థలాలకు వెళ్ళకుండా రహదారులకు అడ్డంగా గోడను నిర్మించిన విషయం సూర్య దినపత్రిక వెలుగులోకి తీసుకొని వచ్చిన విషయం పాఠకులకు విధితమే. అధికార పార్టీలోని ఒక ప్రముఖ నాయకుల పేర్లను ప్రధానంగా ప్రస్థావిస్తూ ఇంటి స్థలాల యజమానుల నుంచి పెద్ద మొత్తంలో చేతులు మారాయి. వాస్తవానికి ఆ రహదారి స్థలం యజమానిపై రెండు నెలల క్రితం దాడి జరిగింది. బాధితుడు పోలీసులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. రోజులు, నెలలు గడచినా ఇంత వరకు ఆ ఫిర్యాదుపై కేసు నమోదు కాలేదు. ఈ ఘటనలోని మరో వర్గం బాధితునిపై ఫిర్యాదు చేసింది. తాజాగా టీడీపీ నాయకుడికి చెందిన టింబర్ డిపోలో ఘర్షణ జరిగింది.


రహదారి హక్కు లేకపోయినా సాగుతున్న నిర్మాణాలు

తెదేపా, వైసీపీ నాయకులు తీవ్రంగా ఘర్షణ పడ్డారు. ఆ రోజు రాత్రి పెద్ద సంఖ్యలో కొందరు ఒక బృందంగా అక్కడికి చేరుకున్నారు. ఓ స్థలం విషయంలో మాట్లాడేందుకు అక్కడికి వెళ్ళారు. స్థల యజమానికి అక్కడికి వెళ్ళిన వారికి మధ్య మాట మాట పెరిగి ఇరువర్గాలు ఒకరినొకరు కొట్టుకునే వరకు దారి తీసింది. సమాచారం పోలీసులకు అందడంతో అక్కడికి వెళ్ళారు. టీడీపీ నాయకుడిపై దాడి జరిగినట్లు తెలుసుకున్న ప్రముఖ టీడీపీ నాయకుడు ఒకరు ఘటన స్థలానికి హుటా హుటిన చేరుకున్నారు. అప్పటికే డిపో వద్దకు వెళ్ళిన బృందం అక్కడి నుంచి వెళ్ళిపోయింది. బాధితుడు వెంటనే పోలీసుస్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం నడిగడ్డలోని నబీనగర్‌లో ఒక స్థలంలో నుంచి వెనుక వైపు ఇళ్ల స్థలాలకు వెళ్లే రహదారి హక్కు ఎవరికి లేకపోవడంతో యజమాని తన స్థలంలో రాకపోకలను నిషేదిస్తూ తాత్కాలిక గోడను నిర్మించాలని ప్రయత్నించారు. ఆ సమయంలో సమీపంలోని ఒక వెంచర్ భాగస్వామ్యులు పెద్ద


నడిగడ్డలో ఇంటి స్థలాలకు రాకపోకలు నిషేదించిన దృశ్యం

సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసులు సకాలంలో అక్కడికి చేరుకొని అధికార పార్టీ ముఖ్యనేత వద్దకు వెళ్ళి సమస్యను పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎకరా పొలం రూ. కోట్లు పలుకుతుండటంతో భూ వివాదాలు పెరిగిపోతున్నాయి. గత ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం పని చేసిన కొందరికి కూటమి ప్రభుత్వంలోని అధికార పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కొందరు తెర వెనుక అండగా ఉన్నట్లు అధికార పార్టీలోని నాయకులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఒక బృందంపై పెరిగిపోతున్న ఫిర్యాదులు రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి. శనివారం నడిగడ్డలో ఒక రహదారి స్థల యజమాని అక్కడ రహదారి హక్కులు పొందకుండా పెద్ద వెంచర్ వేయడంతో రాకపోకలు నిషేధించేందుకు ప్రయత్నించడం...అధికార పార్టీ వత్తిళ్లతో ప్రయత్నాన్ని విరమించుకోవడం కొసమెరుపు.